# తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం

ప్రజాపక్షం/రాయపర్తి : ప్రజల తరఫున పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ గెలిపించు కుందామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రజల తరఫున ప్రశ్నించే



తరువాయి 4లో


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 25 మే, 2024 | పేజీలు : 04


### మనువాద రాజకీయాలతోనే
# రాజ్యాంగానికి ప్రమాదం

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : మనువాద రాజకీయాలతోనే రాజ్యాంగానికి ప్రమాదం అని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సును ఉమ్మడి జిల్లా ఇంటలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేయు ప్రొఫెసర్ ఎం.ఎర్రగట్టు స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా,ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తీన్మార్ మల్లన్న,సామాజిక విశ్లేషకులు బొజ్జ బిక్షమయ్య,కేయూ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేయూ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఎమ్మెల్సీ ఎన్నికలలో రాజ్యాంగం మార్చాలనే వారిని ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారిణి, ప్రీతి దయాల్, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రి, భారత్ బచావో హన్మకొండ చైర్మన్ రామబ్రహ్మం, ప్రొఫెసర్ వీరన్న, భారత్ బచావో నాయకులు డాక్టర్ ఎం.వెంగళ్ రెడ్డి, దొమ్మాటి ప్రవీణ్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్, లాల్ నీల్ మైత్రి వేదిక రాష్ట్ర బాధ్యులు డాక్టర్ ఎం. శంకర్ నారాయణ,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బర్ల ప్రవీణ్, ప్రొఫెసర్ వద్దే రవిందర్, కాంగ్రెస్ నాయకులు కత్తి వెంకట స్వామి, అరసం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరస్వామి, నిధి, బొమ్మల్ల అంబేద్కర్, దరువు ఎల్లన్న,శ్రీమన్నారాయణ, భాస్కర్, బదావత్ రాజు, విద్యార్థి, జానకి రాం, రాజమహ్మద్ పాల్గొన్నారు.





### ధాన్యం కొనుగోళ్ల
# ప్రక్రియ వేగవంతం చేయాలి
### కలెక్టర్ ప్రావిణ్య



ప్రజాపక్షం/నర్సంపేట : ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. శుక్రవారం నర్సంపేట డివిజన్‌లోని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డు, ఖానాపురంమండలంలోని ఐనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు, పీఏసిఎస్, ఎఫ్‌పిఓ, ఐకెపిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో ధాన్యంకొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోళ్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా, కాంటాలో ఆలస్యం జరగొద్దని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కలెక్టర్ స్థానిక రైతులతో, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు మార్కెట్‌కు యార్డుకు 50శాతం ధాన్యం వచ్చిందని, వాటిని సేకరించి మిల్లులకు పంపించడం జరిగిందన్నారు. వర్షం కురిసినను రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బాయిల్డ్ మెష్‌కు ట్యాగ్ చేస్తూ వందశాతం ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఐఎఫ్‌ఎస్ రేవంత్‌చంద్ర, డిఆర్‌డిఓ కౌసల్యాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి శివ ప్రసాద్‌రెడ్డి, సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు
# ఆర్థిక ప్రగతి సాధించాలి : కలెక్టర్

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంలోని మహిళా మండల సభలో స్కూల్ యూనిఫాం దుస్తుల మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతమైన ప్రమాణాలతో యూనిఫాంలు నిర్ణీత సమయంలో అందజేయాలన్నారు. మహిళలు కుట్టిన యూనిఫాం విద్యార్థికి ధరింపజేసి ప్రత్యక్షంగా పరిశీలించారు. డిఆర్‌డిఓ మాట్లాడుతూ 3వేల 117 స్కూల్ యూనిఫాంలు కుట్టించి ఇవ్వడానికి సిద్దెంకి, పెద్దపహాడ్, చౌడారం, పెంబర్తి మహిళా సంఘాలకు ఇవ్వడం జరిగిందన్నారు. 800 పూర్తి చేయగా మిగతావి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మొగులప్ప, ఎంపిడిఓ సంపత్, ఏపిఎం కవిత, సిసిలు శ్రీనివాస్, శంకర్ స్వప్న పాల్గొన్నారు.

**పాఠశాలలో తాగునీటి వసతులు పూర్తి చేయాలి**

పెంబర్తి పాఠశాలలో తాగునీటి వసతి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శుక్రవారం పెంబర్తి పాఠశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో తాగునీటి సౌకర్యానికి నిర్మించిన పనులు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.



### శాసనమండలి ఎన్నికల్లో
# గెలుపు కోసం దూకుడు పెంచిన ఎంఎల్ఏ



ప్రజాపక్షం/మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్ డివిజన్ కేంద్రంలో శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ పలు వార్డులలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. మార్నింగ్ వాక్ చేసే యువతీ యువకులతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేయాలని అడిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేశారని తొర్రూరు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. అనేక సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని తొరూర్‌ను రోల్ మోడల్ గా తీర్చిదిద్దానని చెప్పారు. శాసనమండలి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మండలలను గెలిపించేందుకు అందరు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమరాయ శేఖర్, పెదగాని సోమయ్య తదితరు పాల్గొన్నారు.

# రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** నగరంలోని బాలసముద్రం లోనీ గ్రీన్ స్క్వేర్ అపార్ట్మెంట్ లో 30వ డివిజన్ అపార్ట్మెంట్ గ్రాడ్యుయేట్ ఓటర్స్ బ్రేక్ఫాస్ట్ మీటింగ్ జిల్లా అపార్ట్మెంట్ అధ్యక్షులు రెంటాల కేశవ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో మాజీ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, ఉస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్, కరీంనగర్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం దాస్యం వినయ భాస్కర్ మాట్లాడుతూ, పట్టభద్రుల ఎలక్షన్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అపార్ట్మెంట్ లో ఉన్న మేధావులు ఆలోచించాలని బిట్స్ పీలానికి పల్లి బఠాణి కి మధ్య పోటీనడుస్తుందని, మేధావికి బ్లాక్ మెయిలర్ కి మధ్య పోటి ఉందని, ఎవరికీ ఓటు వేయాలో మేధావులు అలోచించి నిర్ణయం చేసుకోవాలని కోరారు. . ఈ కార్యక్రమం లోస్థానిక అపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి వాసికర్ల సత్యనారాయణ, జిల్లా అపార్ట్మెంట్ సలహాదారులు మామిండ్ల రఘుపతి రెడ్డి, గుర్రాల ప్రభాకర్ రెడ్డి, 30వ డివిజన్ అధ్యక్షులు పొడిశెట్టి అనిల్, జిల్లా అపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి నడుముల విజయకుమార్,




ఉపాధ్యక్షులు కృపాకర్, సారంగపాని, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజనీ దేవి, ఫైనాన్స్ సెక్రటరీ స్వరూప, జాయింట్ సెక్రటరీ కొమరవెల్లి శ్రీనివాస్, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రెడ్డి, లక్ష్మణ్, పాల్గొన్నారు.

## జూన్ 8న జాతీయ లోక్ అదాలత్ రాజి మార్గమే రాజా మార్గం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జూన్ ఎనిమిదవ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు పోలీసు అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని పోలీసు అధికారులతో శుక్రవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.రామచంద్రారావు, జిల్లా ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిఎస్పీలు సంపత్ రావు, నారాయణ, ఎస్సైలు, సీఐలు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి విత్తనాలు కొనుగోలు చేసే రైతులు జాగ్రత్త పడాలి



**ప్రజాపక్షం/మహా ముత్తారం:** మండలానికి సంబంధించిన అన్ని గ్రామాలలో ఉన్న రైతులకు పత్తి విత్తనాలు కొనుగోలు చేసే రైతులు ముందే జాగ్రత్త పడాలని మండల వ్యవసాయ అధికారి సతీష్ తెలిపారు. శుక్రవారం పత్తి విత్తనాల డీలర్ షాపులను వారు తనిఖీ చేసి తగు సూచనలతో రైతులకు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలని, రసీదును కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. బిల్ రసీదు ప్యాకెట్ కవర్ పంట పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. బిజీ1 బిజీ2 పత్తి విత్తనాలు మాత్రమే కొనుగోలు చేసి సాగు చేయాలని తెలిపారు. బిజీ3 పత్తి విత్తనాలకు అనుమతి లేదని అమ్మిన వారి పైన కొన్న వారి పైన శిక్ష అర్హులయితారని తెలిపారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మల్లన్నను గెలిపించాలి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** కొండా దంపతుల ఆదేశం మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 27 డివిజన్లో అబ్బని కుంట యాకూబ్ పురా, దయానంద కాలనీ లో గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న రెండో నెంబర్ బ్యాలెట్ లో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ గ్రాడ్యుయేట్లను కోరారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నను గతంలో కేసీఆర్ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టారని అనేక కేసులు బనాయించి జైలు పాలు చేసిన కెసిఆర్ ప్రభుత్వం అనేక స్కాములు బయటపెట్టిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ప్రజల కోసం పనిచేసిన తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గూడ శారద, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గూడ రమ్య, కాంగ్రెస్ నాయకులు సర్దార్ జస్వీర్ సింగ్, గుండం సురేందర్,షేక్ ఇస్మాయిల్,దౌడు నాగరాజ్, గూడ నవీన్ పాల్గొన్నారు.



## కనుల పండువగా లక్ష్మి నరసింహాస్వామి కల్యాణం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండల కేంద్రంలోని నేర్పుగొండ లక్ష్మి నరసింహస్వామి గుట్ట సన్నిదిలో గల సీతా రామచంద్ర స్వామి ఆలయంలో లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం లక్ష్మి నరసింహ స్వామికి సేవాకాలం ప్రబోదిత నిర్వహించిన అనంతరం భక్తజన సంద్రోహాల మధ్య లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆశీర్వాదం, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలం నుండే కాక వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు జఫర్‌గడ్ వాస్తవ్యులైన తాటిపెల్లి నవీన్, పవన్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.



ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, పొడిచేటి వెంకటాచార్యులు, ఆలయాల అభివృద్ధి కమిటి అద్యక్షులు మంచాల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి కన్న సోమశేఖర్, కోశాధికారి యుగేందర్, దాంశెట్టి సోమన్న, సోషల్‌మీడియా ఇంచార్జి బైరి రవి, తాటిపల్లి ప్రభాకర్ అండ్ సన్స్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఈనెల 27న జరుగుతున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి తొలిప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, మండల ఎన్నికల ఇంచార్జి, సిరిసిల్ల రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షులు వోజ్జల అగ్గిరాములు కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి అభ్యర్థి చీటర్ మల్లన్నను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకగా నిలిచేందుకు ఉన్నత విద్యావంతుడు, సమస్యలపై పోరాడేతత్వం ఉన్న బీఆర్ఎస్ పార్టి అభ్యర్థి రాకేష్‌రెడ్డికి గ్రాడ్యుయేట్స్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. అబద్ధపు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన



కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలుచేయలేదని ఆరోపించారు. కావున బీఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఏఎంసీ వైస్ చైర్మన్ బండారి శ్యామ్, సిరిసిల్ల మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రమణారావు, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షబ్బీర్, మాజీ సర్పంచ్ కోనేటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక బిఆర్‌యస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కొరకై 1, 2, 3, 7 డివిజన్ల ఇంచార్జీ తుమ్మల యాకయ్య, 9,10,11,12 డివిజన్ల ఇంచార్జీ సిలువేరు కుమారస్వామి ల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రాడ్యుయేట్ ఓటర్లను ఇంటి ఇంటికీ వెళ్లి కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి క్రమసంఖ్య 3 లో మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించి



శాసనమండలికీ పంపించాలని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి.రహీం, కంజర్ల రవి, జాగిల్ల వీర స్వామి, నాగెల్లి సురేష్ ఆరేళ్లీ నాగార్జున, చెన్న వెంకన్న, దుబాసి కొమురయ్య పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**ప్రజాపక్షం/దామెర:** మండల పరిధిలోని రామ కృష్ణాపూర్ గ్రామ శివారులో కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా



దామెర ఎస్సై కొంక అశోక్ తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకోగా ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. ఆ ఏడుగురు వ్యక్తుల నుంచి నగదు రూ. 50,360 పేక ముక్కలు, 5 మోటారు సైకిళ్లు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదుచేయడం జరిగిందన్నారు.

## పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికలలో అశోక్‌కుమార్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ఈ నెల 27వ తేదీన జరగబోయే వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు బహుజన నాయకుడు అశోక్‌కుమార్ పాలకూరికి రాష్ట్ర బిఎస్‌పి పార్టీ మద్దతు



ప్రకటించిన సందర్భంగా ములుగు జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం అహర్నిశలు పోరాటాలు చేసిన, జైలు జీవితం గడిపిన అశోక్‌కుమార్ బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు తెలపడం శుభసూచకమన్నారు. అశోక్‌కుమార్‌ను సీరియల్ నంబర్ 18లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి మైస సతీష్, పసులాది ముకేశ్, జిలా నాయకులు జన్ను శ్రీకాంత్, గోవిందరావుపేట మండలాధ్యక్షులు కోగిల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా పట్టభద్రుల ఎంఎల్‌సీ ఎన్నికల ప్రచారం



**ప్రజాపక్షం/నెక్కొండః** శాసన మండలి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నెక్కొండ మండలంలో ప్రధాన పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మండలికి పంపాలంటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెండ్యాల హరిప్రసాద్, బండి శివకుమార్, చల్ల శ్రీపాల్ రెడ్డి, రాచకొండ రఘులు ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను ఓట్లను అభ్యర్థించారు. అలాగే బిజెపి నుండి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, అంబాల రాంగోపాల్, అనిల్, సందీప్, ప్రసాద్, రామారావులు, బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ శ్రేణులు సూరయ్య, మారం రాము, శివకుమార్, కొమ్మారెడ్డిలు ప్రచారం నిర్వహించారు.

## డ్రైనేజీ పనులను తక్షణమే పూర్తి చేయాలి..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజిని పనులను తక్షనమే పూర్తి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ డిమాండ్ చేశారు.



గ్రామంలోని ఎస్సీ కాలని,ఎల్లంపల్లి,రాంసాగర్ ప్రధాన రహదారి గుండా నిర్మించే డ్రైనేజి పనులను ప్రారంభించి నెల రోజులు గడుస్తున్న సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే పనులు నత్త నడకన సాగుతున్నాయని ఆరోపించారు.డ్రైనేజి నిర్మాణ పనులను అసంపూర్తిగా నిర్మించి వదిలి వేయడంతో పక్కనే ఉన్న సుమారు 20 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అంతటి రాకేస్,సిపిఐ నాయకులు మల్లేశం, రఘువర్ధన్ పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/రేగోడ : శ్రీనిధి రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనిధి ఆర్ఎం గంగారం అన్నారు. శుక్రవారం రేగోడు సర్ఫ్ కార్యాలయంలో మండల సమైక్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎం గంగారం మాట్లాడుతూ, డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేసుకొని, అభివృద్ధి చెందాలని అందుకు శ్రీనిధి రుణాలు అందిస్తున్నామని అన్నారు. డ్వాక్రా మహిళా గ్రూపులకు 20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నామని దేవనూర్ ఎస్బిఐ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు తులసి ఎపిఎం సంగీత సీసీలు రాములు వివోలు పాల్గొన్నారు.

## ప్రేమేందర్‌రెడ్డిని పట్టభద్రులు ఆశీర్వదించాలి



ప్రజాపక్షం/బచ్చన్నపేట: బీజేపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని పట్టభద్రులు ఆశీర్వదించాలని బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అన్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీజేపి నాయకుల ఆద్వర్యంలో జనగామ నియోజకవర్గం, మండలాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది.కావున పట్టభద్రులు ఈనెల 27న జరిగే ఎన్నికల్లో తమ విలువైన మొదటి ప్రాధాన్యత ఓటును ప్రేమేందర్‌రెడ్డికి వేసి గెలిపించి ఒక మంచి ఆదర్శ బావాలు గల నిజాయితీ నాయకుడిని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు పెండింగ్ నాగేష్, వెంకన్న,పాల్గొన్నారు.

## హరితహారం కార్యక్రమానికి అధికారులు సర్వంసిద్ధం కావాలి



ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలో హరిత హారం కార్యక్రమానికి అధికారులు సర్వం సిద్దం కావాలని డీఆర్డీవో మొగులప్ప అన్నారు. శుక్ర వారం ఏర్పాటుచేసిన సమావేశంలో డీఆర్డీవో మాట్లాడుతూ మండలానికి హరితహారం కార్యక్రమానికి మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇప్పటికే అందుకు తగిన మొక్కలను గ్రామ పంచాయితీల్లోని నర్సరీల్లో పెంచుతున్నారని, నర్సరీల్లో నాసిరకం మొక్కలు లేకుండా ఎంపీడీవో సహా, ఉపాధిహామీ మండల స్థాయి అధికారులు ఎప్పటికపుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు అధికారులు చేసుకోవాలని, ప్రతి గ్రామ పంచాయితిలో ఉపాధి హామీ పనులలో ఖచ్చితంగా 200 కూలీలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ వీరన్న, ఏపీవో కృష్ణయ్య, పంచాయితి కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వర్షాలతో తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి



ప్రజాపక్షం/గజ్వేల్: అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని వర్గల్ మండల శాఖ బిజెపి అధ్యక్షులు బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద బిజెపి శ్రేణులు నిరసన ప్రదర్శన చేపట్టిన అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులు పండించిన ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇవ్వగా, ప్రస్తుతం సన్న రకం ధాన్యానికి మాత్రమే వర్తింపజేస్తామని ప్రకటించడం సిగ్గుచేటని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సన్న, దొడ్డు రకాలకు బోనస్ చెల్లించాలని పేర్కొన్నారు. రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేయాలని, సాగుకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, రైతు పెట్టుబడి సాయం, సబ్సిడీపై సూక్ష్మ సేద్యం పరికరాలను ప్రభుత్వం సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్ గౌడ్, నేతలు శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ గౌడ్, ప్రదీప్ గౌడ్, నరేందర్ రెడ్డి, నాగరాజు గౌడ్, పాల్గొన్నారు.

## రెండు లక్షల మెజారిటీతో వెంకటరామిరెడ్డిదే విజయం



ప్రజాపక్షం/కౌడిపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి 2 లక్షల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని రైలాపూర్ ఎంపీటీసీ స్వప్న కిషోర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలో స్వప్న కిషోర్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రెండు లక్షల మెజారిటీతో మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు విద్యార్థులకు చదువులకు ఖర్చు చేయడం జరుగుతుందని పేదింటి ఆడపిల్లలకు పెండ్లిలకు ప్రతి మండల కేంద్రాలలో ఒక రూపాయికి ఫంక్షన్ హాల్ లు ఏర్పాటు చేస్తారని గెలిచిన వెంటనే ఈ కార్యక్రమాలు అమలు చేస్తారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు రైతు బంధు రైతు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, మిషన్ భగీరథ, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు, వృదులకు, వితంతువులకు వికలాంగులకు పింఛన్లు కెసిఆర్ కిట్లు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్ ,దళిత బంధు ,బీసీ బంధు ,ఇలాంటి మరెన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## అక్కన్నపేట పంచాయతీకి వైకుంటరథం



ప్రజాపక్షం/అక్కన్నపేటః వ్యక్తుల అంతిమ సంస్కారాలు కూడా అత్యంత గౌరవంగా సాగాలని సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ నార్లపురం రామయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి సత్తమ్మ,కుమారులు చంద్రమౌళి,రవీందర్ రూ.లు 2.50 లక్షలతో కొనుగోలు చేసిన వైకుంఠరథం వాహనాన్ని తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి ,పాలకవర్గం సారధ్యంలో గ్రామ పంచాయతీకి విరాళంగా అందజేయగా శుక్రవారం ఆ వైకుంఠరథాన్నీ గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు.గ్రామ పరిధిలో ఎవరైనామ మరణించినా వైకుంఠధామం వరకు మృతదేహాన్ని తరలించడానికి ఈ వాహనాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపారు.ఈ మేరకు దాతలు నార్లపురం సత్తమ్మ,చంద్రమౌళిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ కాంతారావు, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మొండయ్య, కాశబోయిన సమ్మయ్య,తొందూరి ఎల్లయ్య, ఓదయ్య, ముద్రబోయిన కొంరయ్య,తంగళ్ళపల్లి పర్శరాములు, బుడిమె సురేష్, సాంబరాజు, గంగారపు అనిల్ పాల్గొన్నారు.

## తల్లిదంద్రులకు గుడికట్టిన తనయులు..



ప్రజాపక్షం/అక్కన్నపేటః భౌతికంగా తమ నుంచి దూరమైన తల్లిదంద్రులను మరవలేని వారి కుమారులు ..తల్లిదంద్రుల జ్ఞాపకార్థం తమ వ్యవసాయక్షేత్రంలో గుడికట్టి విగ్రహం ఏర్పాటు చేసి వారేవ్వా..! అనిపించుకుంటున్నారు ముగ్గురు కుమారులు.ఈ అరుదైన సందర్భం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది.గ్రామానికి చెందిన గొట్టె సదయ్య,మహేందర్,చిరంజీవి తల్లిదంద్రులైన గొట్టె కొమురవ్వ గత నాలుగేండ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా గత ఏడాది తండ్రి కనుకయ్య పాముకాటుతో మృత్యువాత పడ్డారు.ఐతే నేటి కాలంలో తల్లిదంద్రుల బాగోగులు విస్మరించి వృద్ధాశ్రమంలో వదిలేసిన ఘటనలు సమాజంలో ఎన్నో మనముందు ఆవేదన కల్గిస్తాయి.వీటికి ఎన్ని చట్టాలున్నా పట్టించుకున్ననాధుడే కరువయ్యారని కొన్ని స్వచ్ఛంధ సంస్థలు ముందుకొచ్చి వృద్ధ తల్లిదంద్రులను చేరదీసి అండగా నిలుస్తున్నాయి.ఇలాంటి తరుణంలో అక్కన్నపేటకు చెందిన ఈ ముగ్గురు కుమారులను ప్రయోజకులుగా చేసిన వారి తల్లిదంద్రులు అకాల మరణంతో భౌతికంగా దూరమైన వారి జ్ఞాపకార్థం తమ వ్యవసాయక్షేత్రంలో గుడికట్టి విగ్రహాలు ఏర్పాటు చేసి కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం నిర్వహించిన కుమారుల తీరుని గ్రామస్థులు అభినందించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

ప్రజాపక్షం/వర్ధన్నపేట :నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఐనవోలు ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం ఐనవోలు మండల పరిధిలోని ఫర్టిలైజర్/సీడ్స్/పెస్టిసైడ్స్ షాపు యజమానులకు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద పర్వతగిరి సీఐ శ్రీనివాస్, ఐనవోలు ఎస్సై అనిల్ కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ కవితల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, లూజ్ సీడ్స్, నాణ్యతలేని విత్తనాలు అమ్మినా, గడువు దాటిన పెస్టిసిడ్స్ అమ్మినా, ఎక్కువ ధరలకు అమ్మినా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మకాలు చేస్తూ, షాపు యజమానులు సరైన రికార్డులు మెయింటెయిన్ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షలతో నీలం మధుదే విజయం



ప్రజాపక్షం/కౌడిపల్లి: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి నీలం మధు రెండు లక్షల మెజార్టీతో గెలుస్తారని రైలాపూర్ తాజా మాజీ సర్పంచ్ కురుమశేకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం రోజు విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి పూర్తిగా అమలు చేశారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి రాష్ట్రంలో అధికారంలో తెచ్చారని రాహుల్ గాంధీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త గ్రామంలలో మెదక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు బీసీ బిడ్డ ను గెలుపునకు పని చేశారని,వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రెండు లక్షల పైగా మెజారిటీతో నీలం మధు గెలుపొందడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా అభివృద్ధి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు.

## టిఆర్ఎస్ సభ్యత్వం ద్వారా రెండు లక్షల అందజేత



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింత కుంట పప్యాతాండకు చెందిన రమావత్ భాస్కర్ పాముకాటుతో మరణించాడు. అయితే గుర్తులు టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకోగా సభ్యత్వ పాలసీ ద్వారా మంజూరైన రెండు లక్షల చెక్కును శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మృతుడి భార్య నిర్మలకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట నర్సింగరావు, తాజా మాజీ సర్పంచ్ శివకుమార్, నాయకులు అంజయ్య బిక్షపతి గౌడ్ తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తాం



ప్రజాపక్షం/రేగోడు : మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ లో నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి జావిద్ అన్నారు. శుక్రవారం రేగోడు రైతు వేదికలో మండల ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. నకిలీ విత్తనాలు లోబో లేని ప్యాకెట్లు గడువు దాటిన విత్తనాలు అమ్మితే సీడ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని తెలిపారు. దుకాణాల్లో స్టాక్ బోర్డులు వాటిపై అమ్ముతున్న విత్తనాల రేట్లను రాయాలని అన్నారు. లైసెన్సులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ డీలర్లు తదితరులు ఉన్నారు.

## శ్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/రేగోడు: శ్రీనిధి రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీనిధి ఆర్ఎం గంగారం అన్నారు. శుక్రవారం రేగోడు సర్ఫ్ కార్యాలయంలో మండల సమైక్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎం గంగారం మాట్లాడుతూ, డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేసుకొని, అభివృద్ధి చెందాలని అందుకు శ్రీనిధి రుణాలు అందిస్తున్నామని అన్నారు. డ్వాక్రా మహిళా గ్రూపులకు 20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నామని దేవనూర్ ఎస్బిఐ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు తులసి ఎపిఎం సంగీత సీసీలు రాములు వివోలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/తొర్రూరు:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చి అధికారంలోకి రాగానే ప్రజలను, నిరుద్యోగులను మోసం చేసిందని బీజేపీ నేత, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర కల్యాణ మండపం ఫంక్షన్ హాల్‌లో పాలకుర్తి నియోజకవర్గ స్థాయి, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మద్దతుగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.4వేలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. తెలంగాణలో నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో తెలంగాణలో వసూలు చేసి ఢిల్లీకి తరలిస్తుందని మోడీ, అమిత్‌షా నే తెలిపారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేశాయన్నారు. కరోనా సమయంలో ప్రజలను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసి దేశ ప్రజలందరికి ఉచితంగా అందించారని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రాంమోహన్‌రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, ప్రభారి, కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా నాయకులు రంగు రాములు, కొలుపుల శంకర్, దొంగరి మహేందర్, సుంకరనేని కోటేశ్వర్, రచ్చ కుమార్, సాయిని ఝాన్సీ, సోమన్న, సురేశ్, రవి, సుధాకర్, రవిబాబు, పులేందర్, ఉపేందర్, రాంబాబు, రాజేశ్, శేఖర్, నవీన్, రాజ్‌కుమార్, విశాల్, రాజు, సంతోశ్, శివ, రవి తదితరులు పాల్గొన్నారు.



## తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తి తీన్మార్ మల్లన్న అని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అధిక మెజార్టీతో మల్లన్న ను గెలిపించుకోవాలని అన్నారు. తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని కోరారు. జీవో నెంబర్ 317,46 తో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను ఇబ్బంది పెడితే ఆ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న కు ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కృష్ణామాచర్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్, పి ఎస్ ఎస్ డైరెక్టర్ కుంట రమేష్, కృష్ణా రేడ్డి, నాయకులు సమ్మయ్య, పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్:** రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి బిఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్ కోరారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలలో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల, ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశానుసారం ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం, ఉపాధ్యాయులను కలిసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి, ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ మాజీ చైర్మన్ బుర్ర రమేష్, కొత్త హరి బాబు, వడుప్స జిల్లా మాజీ అధ్యక్షులు నాగుల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ జోరు



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం లో పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపే లక్ష్యంంగా మండలంలో పలు గ్రామాలలో సుడిగాలి ప్రచారం చేశారు. ఆసిఫాబాద్ ఏంఎల్ఏ కోవా లక్ష్మి ములుగు జెడ్పి చైర్మన్ బడే నాగజ్యోతి జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, పలు గ్రామాలలో పట్టభద్రులను కలసి పట్టభద్రుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా పోరాటాల పురిటి గడ్డ ఓరుగల్లు ముద్దుబిడ్డ ఉన్నత విద్యావంతుడు మేధావి రాకేష్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపియ్యాలని, వారికీ ఉద్యోగులు న్యాయవాదులు పలు సంఘాలు అందరూ మద్దతు ఇచ్చి గెలిపియ్యాలని పట్టభద్రులను కోరారు. లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, భూక్యా జంపన్న, తాటి కృష్ణ, సమ్మయ్య, నర్సింహారావు, రమేష్, కర్రీ శ్యాంబాబు, శ్రీహరి పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలతోనే పీడిత ప్రజల విముక్తి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** పీడిత ప్రజల విముక్తి కోసం అమరుల త్యాగాలు గొప్పవని, అమరుల త్యాగాల స్ఫూర్తితో పీడిత ప్రజల విముక్తి కోసం ప్రజా పోరాటాల ద్వారానే సమసమాజం స్థాపించగలమని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి 15వ వర్ధంతిలో వారు పాల్గొని నివాళులు అర్పించి మాట్లాడారు. దేశంలో ఆధిపత్య వర్గ పాలకులు చేస్తున్న దోపిడి పాలనకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు జరిగి వేల మంది అమరులయ్యారని వారిలో పటేల్ సుధాకర్ రెడ్డి త్యాగం చాల గొప్పదని అన్నారు. సంపన్న కుటుంబంలో పుట్టి ఇంజనీరింగ్ విద్యలో బంగారు పతాకం సాధించిన సుధాకర్ రెడ్డి దోపిడి పాలనకు వ్యతిరేకంగా 1981లో రాడికల్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థులను చైతన్యం చేసాడని అన్నారు. 1983లో అప్పటి పీపుల్స్ వార్ పార్టీలో చేరి దండకారణ్యం, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో పేదల విముక్తి కోసం పోరాటం చేసి మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగాడని అన్నారు. అందరు ఉద్యమకారులను చంపినట్లే కామ్రేడ్ సుధాకర్‌ను 24మే 2009న రాజ్యం బలి తీసుకున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ సహచరి పటేల్ వనజ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాద్దే, సింగారపు అరుణ, సద్గుణ, బీరం రాము, వల్లాల జగన్ గౌడ్, సూరం నిరంజన్, కేడెల ప్రసాద్, ఎడ్ల అర్జున్ ధాడబోయిన రాజు, కోటేశ్వరరావు, న్యాయవాదులు జెజె స్వామి, కూనూరు రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తునికాకు బోనస్ నిధులు చెల్లించాలి

**ప్రజాపక్షం/వాజేడు:** పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ డబ్బులు చెల్లించాలని సిపిఎం పార్టీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో వాజేడు మండలం దూలపురం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కుర్సం ప్రవీణ్, శాంత కుమారి మాట్లాడుతూ ఆదివాసుల రెండవ ప్రధాన పంట అయిన తునికాకు సేకరణ అని, తునికాకు సేకరణకు అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని సేకరిస్తే, తునికాకు సేకరణకు ప్రభుత్వం బోనస్ రూపంలో ఆదాయం కల్పిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు పంపిణీ జరగిన వాజేడు, వెంకటాపురం మండలాల లబ్ధిదారులకు బోనస్ నిధులు చెల్లించకుండా అధికారులు అలసత్వం చేస్తూ లబ్ధిదారులకు డబ్బులు చెందకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. లేని యెడల లబ్ధిదారులందరిని ఏకం చేసి ఫారెస్టు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దామోదర్, కృష్ణ బాబు, తునికాకు లబ్ధిదారులు పాల్గొన్నారు.




## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** నిరుద్యోగ, ఉద్యోగ సమస్యలపై గలమెత్తి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణంలో శుక్రవారం రెడ్డికాలని లో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. 10 సంవత్సరాలుగా బిజెపి, బిఆర్ఎస్ నిరుద్యోగుల ఉద్యోగులను మోసం చేసిందని, పట్ట భద్రులైన ఓటర్లను తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పెద్దల సభకు పంపించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించే గొంతుకగా జర్నలిస్టుగా పని చేశాడని, అలాంటి ప్రశ్నించే గొంతుకను చట్టసభల్లోకి పంపాలని మీ సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా ఉంటాడని తెలిపారు. విద్యావంతులైన పట్టభద్రులు నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్ఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అయిత ప్రకాష్ రెడ్డి, క్యాతరాజు సాంబమూర్తి తో పాటు అర్బన్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, జిల్లా కోశాధికారి వెన్నపు రెడ్డి, మహేష్ రెడ్డి, డివిజన్ కమిటీ అధ్యక్షుడు చీర్ల రాజేష్ రెడ్డి, ఐ.ఎన్.టీ.యు.సి నాయకులు బొడ్డు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కోళ్ల ఫామ్ నిర్మాణాన్ని నిలిపి వేయాలని గ్రామస్తుల ఆందోళన

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని పన్యానాయక్ తండా గ్రామ అతి సమీపంలో నిర్మిస్తున్న భారీ కోళ్ల ఫామ్ నిర్మాణాన్ని వేంటనే నిలిపి వేయాలని గ్రామస్తులు శుక్రవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోళ్ల ఫామ్ ద్వారా భవిష్యత్తులో గ్రామస్తులు అనేక ఇబ్బందులను ఎదుర్కొనే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. కోళ్ల ఫామ్ వ్యర్థాల ద్వారా గాలి, నేల, నీరు కాలుష్యమై పర్యావరణం దెబ్బతింటుందని తండా ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని అందుకే ఈ కోళ్ల ఫారాన్ని కట్టకూడదని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ప్రజలందరూ కలిసి కోళ్ల ఫారాన్ని సందర్శించి కోళ్ల ఫారం నిర్మిస్తున్న సతీష్ ని బంద్ చేయాలని కోరారు. తండా ప్రజలు భవిష్యత్తులో ఈ కోళ్ల ఫామ్ నుంచి వచ్చే దుర్గంధమైన వాసన, దోమలు, ఈగలు తమ ఇళ్లల్లో వాలి చికెన్ గునియా, బర్డ్ ఫ్లూ, కరోనా లాంటి భయంకరమైన వైరస్ లు ప్రబలి తమ ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుందని తండావాసులు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు. భూక్యా వెంకట్రాం, నాయకులు భూక్యా రవి, మాలోతు దేశిదాం, భూక్యా దేవుల, నూనావత్ కిషన్, డాక్టర్ భూక్యా రాజారాం నాయక్, భూక్యా లక్పతీ, భూక్యా సర్దార్, భూక్యా సంతోష్, మూడ్ బాలాజీ, ఆంగోతు రాజేష్, భూక్య వేణుగోపాల్, మాళోత్ భూరో, భూక్య భాస్కర్, భూక్యా సర్దార్, భూక్య మోతిలాల్, భూక్య వసంత, భూక్యా లక్ష్మి, భూక్యా సుగుణమ్మ, మాలోతు బుజ్జి, మాలోతు పీంప్లి, మాలోత్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## డీడీలు కట్టిన గొల్ల కురుమలకు నగదు బదిలీ చేయాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** డీడీలు కట్టిన గొల్ల కురుమల అందరికీ యూనిట్ మొత్తం నగదు బదిలీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన, విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం గొల్ల కురుమల అభివృద్ధికై ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత పంపిణీ కోసం లబ్ధిదారుల వద్ద డబ్బులు లేకున్నా గొర్రెల పంపిణీ జరుగుతుందని నమ్మకంతో అప్పులు తీసుకువచ్చి డీడీలు కట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నేటికి గొర్రెల పంపిణీ చేయకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందనుకుంటే నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం సరికాదని అన్నారు. గొల్ల కురుమలు డిడి కట్టడం కోసం అప్పులు తీసుకువచ్చి డీడీలు కడితే తిరిగి డిడి కట్టిన డబ్బులు వాపసు ఇవ్వడం గొల్ల కురుమలను మోసం చేయడమే అవుతుందని, తిరిగి ఇవ్వడం మానుకొని గొల్ల కురుమ లబ్ధిదారులందరికీ యూనిట్ మొత్తం 1,75,000 రూపాయలు లబ్ధిదారునికి నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో విడత లో డీడీలు కట్టిన ప్రతి గొల్ల కురుమ లబ్ధిదారులందరికీ నగదు బదిలీ చేయకపోతే ప్రస్తుత ప్రభుత్వంపై కూడా ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని ఈ సందర్భంగా వారుప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగం నాయకులు జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యకయ్య, జిల్లా నాయకులు జమ్మల పాల్గొన్నారు.

